
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
మంగళవారం 17 జూన్ 2025

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## వచ్చిన అర్జీలను సత్వరం పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్










అనంతపురం, జూన్ 16(అనంత ప్రభ)
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వి ఆదేశించారు. యాడికి మండల కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, రామ్మోహన్, గుంతకల్లు ఆర్డీవో ఏబివివిఎన్ శ్రీనివాసులు, జిల్లా వ్యవసా-య అధికారి ఉమామహేశ్వరమ్మ, తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 461 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బదిలీ అయిన జిల్లా అధికారులు, ఇతర అధికారులు వెంటనే వారి స్థానాలకు వెళ్లి జాయిన్ కావాలన్నారు. సచివాలయ సిబ్బంది బదిలీల గైడ్లైన్స్ కూడా రావడం జరిగిందన్నారు. ఒక జిల్లా అధికారి సొంత జిల్లాలో ఉండకూడదని వీఆర్వో, జూనియర్ అసిస్టెంట్, గ్రామస్థాయి అధికారి తన సొంత గ్రామంలో ఉ ండరాదని, సచివాలయ సిబ్బందికి తన సొంత మండలంలో ఉండరాదని ఆదేశాలు వచ్చాయన్నారు. సీనియర్ అసిస్టెంట్లు తమ సొంత మండలాల్లో ఉండరాదని, ఫస్ట్ లెవెల్ గెజిటెడ్ ఆఫీసర్, డిప్యూటీ తహసీల్దార్, గ్రీనింక్ వాడే అధికారులు, గెజిటెడ్ అధికారుల సంతకాలు, సర్టిఫికెట్లు ఇచ్చేవారు తమ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండరాదని, సెకండ్ లెవెల్ గెజిటెడ్ అధికారులు వారి సొంత రెవెన్యూ డివిజన్లలో ఉండరాదన్నారు. జిల్లా అధికారి వారి సొంత జిల్లాలో ఉ ండకుండా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, ఇందులో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని వాటిని సరిచేసి పరిష్కరిస్తామన్నారు. బదిలీ అయిన వారు వెంటనే వారి స్థానాలకు వెళ్లి జాయిన్ కావాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎంతో చిత్తశుద్ధి చూపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు. ఖచ్చితంగా జిల్లాలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఇతర అధికారులు ఎలా పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కారం చేస్తున్నారు అనేది చూస్తున్నారని, ఇప్పటివరకు అధికారులకు అన్ని విధాల శిక్షణ, నిబంధనలు ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు నమూనా ధ్రువీకరణలు ఉంటాయన్నారు. యాదృచ్ఛికంగా ఒక మండలాన్ని తీసుకుంటామని, అక్కడ తనిఖీలు చేస్తామన్నారు. గత రెండు మూడు వారాల్లో రెవెన్యూ శాఖలో ధ్రువీకరణలు చేశామని, ఇప్పుడు జిల్లా అధికారుల పరిధిలో పరిశీలనలు ఉ ంటాయన్నారు. వివిధ శాఖల పరిధిలో తాము తనిఖీలు చేయాలనుకుంటున్నామని, పెన్షన్లకు సంబంధించి సచివాలయ సిబ్బంది ఆలోచించి, విశ్లేషించి సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. జిల్లా అధికారులు ఈ విష-యమై అవగాహనతో ఉండాలని, యాదృచ్ఛికంగా ఒక రోజు ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ అర్జీదారులకు ఫోన్ చేసి మాట్లాడడం జరుగుతుందని, పిజిఆర్ఎస్ పోర్టల్ లో మీరు ఇచ్చిన ఎండార్స్మెంట్ ని స్టడీ చేసి మీకు ఫోన్ చేసే ముందు అర్జీదారుడితో మాట్లాడతామని, అధికారులు అర్జీలను శ్రద్ధతో, నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎలా పరిష్కరించాలనే విష-యమై క్షేత్రస్థాయి అధికారులకు సరైన అవగాహన ఉండాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామసుబ్బయ్య, డిపిఓహౌగరాజు నాయుడు, డ్వామా పిడి సలిం భాష, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, డిఎల్డిఓ విజయలక్ష్మి, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డివిఈవో వెంకటరమణనాయక్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఆర్డిఏ పిడి శైలజ, డిసిఓ అరుణకుమారి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా రిజిస్టర్ భార్గవ్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు

## 10 మంది కిడ్నాప్ ముఠా అరెస్టు...
## బొలేరో, టీవీలర్ మరియు కత్తి స్వాధీనం

అనంతపురం, జూన్ 15 (అనంత ప్రభ)
కంబదూరు మండలం కురాకులపల్లి ఎం.పి.పి పాఠశాలలో టీచర్ గా మా-రుతమ్మ పని చేస్తోంది. ఈనెల 12 వ తేదీన స్కూలు ముగిశాక తన భర్త ఎగ్గిడి ఎర్రిస్వామితో కలిసి బైకుపై తగ్గుపర్తి గ్రామానికి బయలుదేరారు. అప్పటికే పథకం ప్రకారం బొలేరో, టూవీలర్లపై సిద్ధంగా ఉన్న మారుతమ్మ తండ్రి ఆనంద్ మరియు 9 మంది బొలెరో మరియు మోటార్ సైకిల్ లతో వారిని అడ్డగించి మార్గమధ్యలో కిడ్నాప్ చేసుకెళ్లారు. ఈమేరకు మారుతమ్మ భర్త ఎర్రిస్వామి ఫిర్యాదు మేరకు కంబదూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు.

మహిళా టీచర్ కిడ్నాప్ ను తీవ్రంగా పరిగణింపు... రంగంలోకి ప్రత్యేక బృందాలు

కురాకులపల్లి ఎం.పి.పి స్కూలు టీచర్ మారుతమ్మ కిడ్నాప్ ఘటనను జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ తీవ్రంగా పరిగణించి వెంటనే ఛేదించాలని ఆదేశించారు. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో ముగ్గురు సి.ఐ లు మరియు ఎస్సైల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు.

నేపథ్యం :



బెళుగుప్ప మండలం తగ్గుపర్తికి చెందిన మారుతమ్మ 2016 వ సంవత్సరం నుండి %ా+% టిచర్ గా పని చేస్తోంది. ప్రస్తుతం... కంబదూరు మండలం, కురాకులపల్లి గ్రామం ఎంపిపి స్కూల్ నందు డ్యూటీ చేస్తూ స్వగ్రామం నుండీ డ్యూటీకి ప్రతీరోజు వెళ్లొస్తోంది. టీచర్ ఉద్యోగము చేస్తూ తన తండ్రి ఆనంద్ మరియు చెల్లెలు మహాలక్ష్మి కుటుంబాన్ని పోషిస్తోంది. ఈక్రమంలో ఉద్యోగం చేస్తూ సుమారు 15 తులాల బంగారు కొనుక్కుంది. అనంతపురములో ఒక ఇంటి ప్లాటు కూడా కొనుగోలు చేసి ఆర్థికంగా స్థిరపడింది. అయితే తండ్రి, చెల్లెల కుటుంబాల పోషణకు మారుతమ్మే జీవనాధారం..

## పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కారం చేయాలి





యాడికి, జూన్ 16(అనంత ప్రభ)
పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. యాడికి మండల కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవ-స్థానం కల్యాణ మండపంలో సోమవారం పంచాయతీ సెక్రెటరీలు, వీఆర్వోలు, వార్డు సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై గ్రామస్థాయి అధికారులకు సరైన అవగాహన ఉండాలన్నారు. ప్రతిరోజు ఒక సచివాలయాన్ని యాదృచ్ఛికంగా డీఎల్డీవో తనిఖీ చేయాలని 10 గంటలకు ఎంత మంది అధికారులు వచ్చారు అనేది చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భూమిని ఇతరులను కబ్జా చేశారు, జాయింట్ ఎల్పిఎం వస్తే ఎలా పరిష్కరిస్తారు, మిగులు భూమి సమస్య వస్తే ఎలా పరిష్కరిస్తారు అనే పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి పంచాయతీ సెక్రెటరీలు, వీఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో నెలకొన్న నీటి, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను పరిష్కారం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, గుంతకల్లు ఆర్డీవో ఏబివివిఎన్ శ్రీనివాసులు, డిపిఓహౌనాగరాజు నాయుడు, డిఎల్డిఓ విజయలక్ష్మి, జడ్పి సిఈఓ రామసుబ్బయ్య, తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో వీర్రాజు, పంచాయతీ సెక్రెటరీలు, వీఆర్వోలు తదితర మండల, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## అనంతపురం జిల్లా జైల్ ప్రాంగణం లో యోగాంధ్ర కార్యక్రమం

అనంతపురం, జూన్ 16 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా జైల్ ప్రాంగణం రెడ్డిపల్లి లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా జైల్ సూపరిండెంట్ షఫియుర్ రహిమాన్ మాట్లాడుతూ ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగ కార్యక్రమాన్నిప్రభుత్వాలు ప్రవేశపెట్టడం జరిగిందని జిల్లా జైల్ లో ఉన్నవారు అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగ చేసుకొని శారీరక ,మానసిక ఆరోగ్యం పొందాలని కోరారు –
ఈ కార్యక్రమంలో ,ముఖ్య అతిథిగా పాల్గొన్న డి యం హెచ్ ఓ . యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా .ఈబి దేవి , పాల్గొనగా ,జైల్ సూపరిండెంట్ రహమాన్ ,ఇతర జైల్ అధికారులు , వసంతకుమార్ నాగరాజ్ , హరీష్ ,చంద్రమోహన్ ,రవికుమార్ ,
ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్ డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్ , వివేకానంద యోగ కేంద్రము రాజశేఖర్ రెడ్డి ,ఈస్సా ఫౌండేషన్ ఆదిత్య ,వారి సిబ్బంది, పాల్గొని యోగాసనాలు చేశారు .
– ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ , యోగాంధ్ర నోడల్ అధికారి డా ఈ బి దేవి మాట్లాడుతు జైల్ అధికారులు సిబ్బంది , ఖైదీలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమని , సమాజం లో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశం తో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి నిత్య జీవితం లో యోగ ఒక భాగం చేయాలని



,ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని అములు చేయుచున్నావని , ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు అందరూ యోగాను సాధన చేయాలని యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ,జిల్లా లో యోగ కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ వి .ఐ ఏ ఎస్ , జైల్ లో జరగడానికి సహకరించిన సూపరిండెంట్ రహమాన్ కు ధన్యవాదాలు తెలిపారు

## ఘనంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి
## దండు శ్రీనివాసులు 45 పుట్టినరోజు వేడుకలు

శింగనమల, జూన్ 16 (అనంత ప్రభ)
తెలుగునాడు స్టూడెంట్ పెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశురామ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 45 పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు అనంతరం శింగనమల మండల కేంద్రం లో ప్రభుత్వ ఆసుపత్రి లో పెషేంట్ లకు బ్రేడ్లు, అరటిపళ్ళు పంపిణి చేసారు అలాగే బండి పరశురామ్ మాట్లాడుతూ దండు శ్రీనివాసులు గతంలో శింగనమల గ్రామస్తులకు అనేక ఆర్థిక సహాయాలు మరియు సేవ కార్యక్రమాలు చేసారన్నారు అలాంటి వ్యక్తి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరమణి తెలిపారు ఇలానేదండు శ్రీనివాసులు ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమలు చేస్తూ



తన పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమం లో జంగం శెట్టి నవీన్ కుమార్, దండు ప్రకాష్, కళ్ళమాడి సురేష్, బండి హరి, దాసరి నందు,నందివర్ధన్ రెడ్డి, శేషు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు


## చేనేత కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి



యాడికి, జూన్ 16(అనంత ప్రభ)

చేనేత కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని యాడికిలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు ఏపీ చేనేత కార్మిక సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం తరువాత ఎక్కువ మంది కార్మికులు చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం చేనేత వర్గానికి పలు హామీలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు వాటిలో ఏ ఒక్కటీ సక్రమంగా అమలులోకి రాలేదని, ముఖ్యంగా చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామని చెప్పినప్పటికీ జీవో ఉన్న ఇంకా అమలు కావడం లేదని గత ప్రభుత్వంలో నేతన్న నేస్తం ద్వారా సంవత్సరానికి 24 వేల రూపాయలు చేనేతల ఖాతాల్లో జమ అవుతుండేదని ప్రస్తుత ప్రభుత్వం దీనిని పెంచి 30000 చెల్లిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు కాలేదని చేనేత ముడి సరుకుల ధరలు తగ్గించి మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని హామీలు ఇచ్చారని ప్రతి చేనేత కార్మికుడికి ముద్రా రుణం కల్పిస్తామని మొదలైనవి అమలు కావడం లేదని వెంటనే చేనేత కార్మికులకు సంబంధించిన న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కలెక్టర్కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బషీర్ అహ్మద్, రాష్ట్ర కమిటీ సభ్యుడు మాయకుంట్ల మోహన్, వి శ్రీనివాసులు, సంజీవులు, పి శ్రీనివాసులు, హాజీపీరా తదితరులు పాల్గొన్నారు

## యాడికి కెనాల్ పూడికతీత పనులు చేపట్టేందుకు చర్యలు చేపడతాం
## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



యాడికి, జూన్ 16(అనంత ప్రభ)

యాడికి మండలంలోని పచ్చారుమేకలపల్లి వద్ద యాడికి కెనాల్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ క్రిష్టిపాడు రెగ్యులేటర్ నుంచి వచ్చే యాడికి కెనాల్ లో పూడిక తీత, జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని కోరారు. ఇప్పటికే సొంత నిధులతో కొన్ని పనులు చేశామని, మిగిలిన పనులు చేపట్టాలని కోరారు. దీనివల్ల భూగర్భజాలలు పెరుగుతాయని ప్రజలు కోరారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి సంవత్సరం యాడికి కెనాల్ ద్వారా నీరు అందించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాడికి కెనాల్ పూడికతీత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ మ్యాప్ ద్వారా యాడికి మండలంలో కెనాల్ కింద ఏఏ గ్రామాలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, యాడికి మండల మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, రవి కుమార్ రెడ్డి తదితర టిడిపి నాయకులు మరియు జల వనరుల శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, ఏఈలు పెన్నారెడ్డి, శివశంకరప్ప, ప్రజలు పాల్గొన్నారు

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన
## ఇన్చార్జ్ జిల్లా పరిషత్ సీఈవో వెంకటసుబ్బయ్య



యాడికి, జూన్ 11(అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని రాయలచెరువు గ్రామపంచాయతీలోని చెత్త సంపద కేంద్రాన్ని ఇన్చార్జి జిల్లా పరిషత్ సీఈవో వెంకటసుబ్బయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు చెత్తను ఎస్ డబ్ల్యూ పి సి కే చేర్చి తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి వర్మి కంపోస్టు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో నాగేశ్వర్రెడ్డి, రాయల్ చెరువు పంచాయతీ కార్యదర్శి సాయి అరుణ్ కుమార్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## కూడేరు మండలం నూతన వ్యవసాయ అధికారిగా శుభకర్



కూడేరు, జూన్ 16 (అనంత ప్రభ)

కూడేరు మండల నూతన వ్యవసాయ అధికారిక గా శుభకర్ సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇటీవల ఉరవకొండ మండలంలో విధులు నిర్వహిస్తున్న శుభకర్ సోమవారం రోజున కూడేరు మండలానికి వ్యవసాధికారిగా బదిలీ అయ్యారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కి వినతి పత్రం




శింగనమల, జూన్ 16 (అనంత ప్రభ)

సింగనమల మండలం కేంద్రంలో రైతుల సమస్యలు పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు పనులు మొదలు పెట్టలేదు హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు వెంటనే ఆపాలి అందనివా కాలువను పదివేల క్యూసెక్కులతో వెడల్పు చేయాలి. హెచ్.ఎల్.సి కాలువకి సమాంతర కాలువ ఏర్పాటు చేయాలి ఉపాధి హామీ పథకం కింద రెండు వందల రోజులు పని దినాలు కల్పిస్తూ 600 రూపాయలు కూలి ఇవ్వాలని మరియు మహిళలపై జరుగుతున్న అత్యాచార్యులు హత్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని సూపర్ సిక్స్ ప్రవేశపెట్టిన పథకాలు అన్నిటిని అవకతవకలు లేకుండా అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సింగనమల ఎమ్మార్వో ఆఫీస్ ముందర నిరసన తెలియజేసినారు వినతి పత్రం ఇచ్చి పై డిమాండ్స్ వెంటనే అమలు చేయాలని ఎమ్మార్వో తెలపడం అయినది ఈ నిరసన కార్యక్రమంలో సింగనమల మండలం ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనే-యులు ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి నాగరాజు ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ హడక్ మండల కమిటీ రంగన్న శంకరన్న శ్రీరాములు తదితరులు పాల్గొని విజయవంతం చేసినారు,,,

అఖిల భారత రైతు కూలీ సంఘం సింగనమల మండలం కమిటీ

## యాడికి రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



యాడికి, జూన్ 16(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని యాడికి రైతు సేవా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి ఉమామహేశ్వరమ్మ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరమ్మ అన్నదాత సుఖీభవ పథకం కొరకు ఈ కేవైసీ చేసుకుంటున్న రైతులతో మాట్లాడుతూ రైతులందరూ ఈకేవైసీ నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే తహసిల్దార్ కార్యాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన వర్షపాత నమోదు యంత్రాన్ని పరిశీలించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సహాయార్థం కొరకు రైతులు ఇదివరకే వే-రువేరు పథకాల కోసం వేరువేరు శాఖల దగ్గర ఈ కేవైసీ చేసుకున్నట్లయితే అన్నదాత సుఖీభవ కోసం మరల ఈ కేవైసీ చేసుకొని అవసరం లేదని తెలియచేశారు. ప్రస్తుతం రైతులు మీకు అన్నదాత సుఖీభవ పథకం అర్హుల లేక అనర్హులా అని తెలుసుకునుట కొరకు రైతు సేవ కేంద్రంలో గాని అంతర్జాలంలో మీ ఆధార్ కార్డు ద్వారా అన్నదాత సుఖీభవ స్థితిని తెలుసుకోగలరని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి అశోక్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, సహాయ గణాంక అధికారి శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు

## మే ఐ హెల్ప్ యు మరియు వేడుకాపుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## మెగా రక్తదాన శిబిరం



యాడికి, జూన్ 16 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సోమవారం మే ఐ హెల్ప్ యు మరియు వేడుకాపుర ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంకి భారీ స్పందన లభించిందని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ యాడికి ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో 50 మంది రక్తదాతలు పాల్గొని తమ విలువైన రక్తాన్ని దానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో సేకరించిన రక్తాన్ని తాడపత్రి చుట్టుపక్కల ఉన్న తలసేమియా పేషెంట్లకు ఉచితంగా మరియు గర్భవతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అందించడం జరుగుతుందని తాడిపత్రి సేవ బ్లడ్ సెంటర్ నిర్వాహకులు తెలియచేశారు. రక్తదాన శిబిరాన్ని డి.ఆర్.ఓ ఎ.మలోల సందర్శించి ఫౌండేషన్ వారు చేస్తున్న కార్యక్రమాలను తెలుసుకొని వారి సేవలను కొనియాడారు. అలాగే తాడిపత్రి సేవా బ్లడ్ సెంటర్ నిర్వాహకులను సేకరించిన రక్తాన్ని ఏం చేస్తారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ రక్తదాన శిబిరం నిర్వహించడం ఇది ఐదవ సారి అని, రక్తదానికి శిబిరానికి స్పందిస్తున్న రక్తదాతలు అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నామని రక్తదాతల సహకారంతో అయిదవ సారి కూడా విజయవంతంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని తెలియజేశారు. అలాగే ఎవరికైనా రక్తం అవసరమైనప్పుడు మా ఫౌండేషన్ ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి సేవ బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ పెనుగొండ శివకుమార్, నిర్వాహకులు పేరి అశోక్, పేరి విజయకుమార్, సిబ్బంది పేరి పవన్, అశోక్, సాయి, సతీష్, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు చందగాని ధృవ నారాయణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, గాంధీజీ స్కూల్ రామమోహన్, చింతా నరసింహ, సాయివరపు నాగరాజు, బండారు ధనుంజయ, పర్లపాటి మహేంద్ర, మెటికల చెన్నయ్య, టీ లక్ష్మీకాంతమ్మ, సాయి వరపు నాగరాజు, కావలి సుధాకర్ (వెంకటాంపల్లి) నిచ్చెన మెట్ల చంద్రశే-ఖర్ తదితరులు పాల్గొన్నారు

## యాడికిలో ప్రభుత్వ కాలేజీతో పాటు సరియైన బస్టాండ్ ను ఏర్పాటు చేయండి
## - జనసేన పార్టీ మండల కన్వీనర్ సునీల్ కుమార్



యాడికి, జూన్ 16(అనంత ప్రభ)

యాడికి మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ సరైన బస్టాండ్ ఏర్పాటు చేయాలని యాడికి జనసేన పార్టీ మండల కన్వీనర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ యాడికి మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల నుండి పదవ తరగతి పూర్తి చేసుకుని ఇంటర్మీడియట్ చదవడానికి ఇతర దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తోందని, దూర ప్రాంతాలకు తమ పిల్లలను పంపలేక కొంతమంది తల్లిదండ్రులు విద్యార్థుల చదువును మాన్పిస్తున్నారని, గత ప్రభుత్వంలో యాడికి మండలానికి ప్రభుత్వ కళాశాల కేటాయించినప్పటికీ స్థల పరిశీలన దగ్గరే ఆగిపోయిందని ఇప్పటికైనా నిర్మాణం పూర్తి చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు అలాగే యాడికి మండల కేంద్రంలో సరైన బస్టాండ్ లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం వారు సరైన బస్టాండ్ ను ఏర్పాటు చేయాలని తెలుపుతూ ప్రస్తుత సమాజంలో విద్యతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమని ఆటలు ఆడుకోవడానికి సరైన వసతులు లేక ప్రస్తుత యువత మొబైల్ గేమ్స్ మీద శ్రద్ధ చూపుతూ దురలవాట్లకు లోను అవుతున్నారని, కావున క్రీడాభివృద్ధి కొరకు స్పోర్ట్స్ జోన్ నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కూడేరులో సబ్సిడీ వేరుశనగ విత్తనాల పరిశీలించిన
## మండల తెదేపా నాయకులు




కూడేరు జూన్ 16 (అనంత ప్రభ)

కుడేరు మండల కేంద్రంలోని ఆర్ కే ఎస్ , గోడౌన్ లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు పంపిణీకి సిద్ధంగా ఉన్నటువంటి సబ్సిడీ వేరుశనగ విత్తనాల ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా రాష్ట్ర సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల తెదేపా నాయకులు సబ్సిడీ వేరుశెనగ విత్తనకాయల నాణ్యతను సోమవారం రోజున పరిశీలించారు. సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పరిశీలించిన వారిలో స్థానిక టిడిపి నాయకులు జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేష్, నారాయణస్వామి, గొల్ల వెంకటేష్, ఎద్దుల సుధాకర, ముట్టాల అక్కులప్పన, వ్యవసాయ సిబ్బంది, రాజ్ కుమార్, సాజియా, మరియు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 5371 మంది విద్యార్థులకు తల్లికి వందనం



శింగనమల, జూన్ 16 (అనంత ప్రభ)

శింగనమల మండల వ్యాప్తంగా 5371 మంది విద్యార్థులకు 13వేల చొప్పున తల్లికి వందనం ప్రభుత్వం అందించిందని అందులో భాగంగా మంఢలంనకు 6 కోట్ల 98 లక్షల 23 వేల రూపాయలు అందించడం జరిగిందని ఎంపీడీవో భాస్కర్ తెలియజేశారు.ఇంకా ఎవరైనా అర్హత ఉండి తల్లికి వందనం రాకపోతే మీ సచివాలయాలలో పంచాయతీ సెక్రెటరీ ,వెల్ఫేర్ అసిస్టెంట్లకు అర్జీల రూపంలో అందిస్తే జూలై 5వ తారీఖున మరోసారి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అందించనున్నట్లు ఆయన తెలియజేశారు.

## శింగనమల మండల నూతన తహశీల్దార్ గా
## బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ శేషారెడ్డి



శింగనమల, జూన్ 16 (అనంత ప్రభ)

శింగనమల మండల వ్యాప్తంగా 5371 మంది విద్యార్థులకు 13వేల చొప్పున తల్లికి వందనం ప్రభుత్వం అందించిందని అందులో భాగంగా మంఢలంనకు 6 కోట్ల 98 లక్షల 23 వేల రూపాయలు అందించడం జరిగిందని ఎంపీడీవో భాస్కర్ తెలియజేశారు.ఇంకా ఎవరైనా అర్హత ఉండి తల్లికి వందనం రాకపోతే మీ సచివాలయాలలో పంచాయతీ సెక్రెటరీ ,వెల్ఫేర్ అసిస్టెంట్లకు అర్జీల రూపంలో అందిస్తే జూలై 5వ తారీఖున మరోసారి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అందించనున్నట్లు ఆయన తెలియజేశారు.

## నూతన తహశీల్దార్ కి శుభాకాంక్షలు తెలిపిన మసూద్ వలి

శింగనమల, జూన్ 16 (అనంత ప్రభ)

శింగనమల మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ శే-షారెడ్డి.ఈయన పుట్లూరు మండలం తహసీల్దార్ గా పనిచేస్తు శింగనమల తహసీల్దార్ గా బదిలీపై రావడం జరిగింది.ఈసందర్భంగా మసూద్ వల్లి డీలరు షాప్ నెంబర్ 31.పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపినారు



## దారిలో దొరికిన 5 తులాల బంగారు నెక్లెస్ ను
## పోగొట్టుకున్న చల్లా అను దీప్ కు ఇచ్చేసిన మహిళ




అనంతపురం, జూన్ 15 (అనంత ప్రభ)

చల్లా అనుదీప్ మరియు అతని కుంటుంబ సభ్యులు ఈ రోజు ఉదయం అతని కొడుకు అక్షర బ్యాసం కొరకు 3వ రోడ్ లోని కృష్ణ మఠం కి వెళ్లి తిరిగి 11.30 గంటలకు అతని ఇంటికి కృపానంద నగర్ కు ఆటో లో వస్తుండగా ఐటి మిట్ట మీద 5 తులాల నెక్లెస్ బ్యాగ్ జారి పడిపోయింది అటుగా వెళుతున్న అనంతపురం టౌన్ నల్లప్ప రెడ్డి కాలనీ కు చెందిన లలితకి సదరు బ్యాగ్ దొరికింది, ఆమె నిజాయితీ తో అనంతపురం 2 టౌన్ పోలీస్ స్టేషన్ కి వచ్చి ఇన్స్పెక్టర్ గారికి ఇవ్వగా వెంటనే పోగొట్టుకున్న చల్లా అనుదీప్ పిలిపించి ఆమె చేతనే అతనికి అప్పగించడం అయినది

ఆమె నిజాయితీకి పోలీస్ డిపార్ట్మెంట్ మరియు చుట్టుప్రక్కల ప్రజలు సైతం అభినందించారు.

# ఘనంగా అరవకూరు లో తల్లికి వందనం



కూడేరు, జూన్ 16 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని అరవకూరు ప్రాథమిక పాఠశాల యందు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులసమక్షంలో "తల్లికి వందనం" కార్యక్రమంలో భాగంగా అరవకూరు గ్రామంలో నే దాదాపు గా 300 ముందుకి పై గా విద్యార్థులు కు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన,తల్లికి వందనం డబ్బులు విద్యార్థుల తల్లి అకౌంట్లో జమ కావడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు కు కుటుంబంలో చదువుకునే విద్యార్థులు ఎంతమంది ఉన్నా అందరికీ మన విద్యా శాఖ మంత్రి, నారా లోకేష్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగాతెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు,రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, చిత్ర పటాలుకు పాలాభిషేకం చేయడం జరిగినది, అనంతరం కేక కటచేసి పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు, ఈకార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు బండి శ్రీరాములు. మాజీఅధ్యక్షుడు నాగన్న.మాజీ టీడీపీ మండల నాయకులు పుట్టానరేష్.అరవకూరు గ్రామ టీడీపి నాయకులు బొగ్గు నారాయణ,బండే అంజి, కురుబ శ్రీనివాసులు,బంది సంగన్న,బట్టి సంగప్ప,పూజారి సుబ్బారాయుడు,ఫిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్,స్కూల్ చైర్మన్ పెద్దన్న,ఆయకట్టు సబ్బులుశేఖర్, యల్లప్ప. కనగణపల్లి శ్రీనివాసులు, రాము, కురుబసూరి,పెద్దకులన్న, కురుగుంట మలరాయుడు, కురుబ యల్లప్ప, కనగానపల్లి మారెక్క,బొగ్గు శ్రీకాంత,దుబ్బల మూర్తి, సిద్ధప్ప,కురుగుంట రామంజి,కురుబ మారెన్న, ఈశ్వరయ్య, తెలుగుదేశం మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేవ్ ఆర్ డి టి పాదయాత్రకు సంఘీభావం



ఉరవకొండ, జూన్ 15 (అనంత ప్రభ)

మాజీ అనంతపురం వైసిపి, ఎంపీ తలారి రంగయ్య సేవ్ ఆర్ డి టి అంటూ చేపట్టిన పాదయాత్రకు ఏపీ మాజీ పిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు బేళ్ళ ప్రసాద్ తమ సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా రఘువీరారెడ్డి, బ్యాళ్ళ ప్రసాద్ మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలు పరిగణలోకి తీసుకొని తక్షణమే ఫారిన్ కాంట్రిబ్యూషన్ రేగులేషన్ యాక్టు ప్రకారం పునరుద్ధరించాలన్నారు. కర్నూలు జిల్లాలో ఆర్ డి టి చేసిన సేవలను వారు కొనియాడారు. సంస్థలో ఏవైనా లోటుపాట్లు ఉన్నట్లయితే వాటిని సరిదిద్దాలన్నారు. అంతేగాని ఎఫ్ సి ఆర్ ఏ ను నిలుపుదల చేస్తే పేద ప్రజల సేవలకు బ్రేక్ పడతాయి అన్నారు. విద్యా వైద్య, గృహ నిర్మాణాలు, భూసార సంరక్షణ ఒకటేమి ఎస్సీ ఎస్టీ, రైతుల పాలిట ఆర్డిటి అందించిన సేవలు అమూల్యమని తెలిపారు.

మతమార్పిడి చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్న దృష్ట్యా ఫెరా చట్టాన్ని రెన్యువల్ చేయకపోవడం సరైనది కాదన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఒంటెత్తు పోకడలను వారు తూర్పారబట్టారు. పాదయాత్రకు తమ సంపూర్ణ మద్దతును రఘు వీరారెడ్డి, బ్యాళ్ళ ప్రసాద్ తెలిపారు. పాదయాత్రకు పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. ఈ కేడి ఫోటో రైట్ అప్. మాజీ మంత్రి రఘువీరారెడ్డి పాదయాత్రకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బ్యాళ్లు,ప్రసాద్

# ఆర్డిటి సేవలు యధాతతంగా కొన సాగించాలి - డిష్ సురేష్

- ఎఫ్ సి ఆర్ ఏ తక్షణమే పునరుద్ధరించాలి.
- 13వ రోజు కొనసాగిన ఆర్డిటి సేవ్ పాదయాత్ర.
- కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి మార్చుకొని పక్షంలో ఆవరణ దీక్షలకు సిద్ధం.



ఉరవకొండ, జూన్ 16 (అనంత ప్రభ)

ఆర్ డి టి సేవ్ పాదయాత్ర 13వ రోజు కొనసాగింది. మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్ర 13వ రోజు కళ్యాణ్ దుర్గ నియోజకవర్గం వర్లి గ్రామం చేరుకుంది. పాదయాత్రకు స్థానికులు, ఉరవకొండ వైసీపీ నాయకులు డిష్ సురేష్ తదితరులు పెద్ద ఎత్తున సంఘీభావం పలికారు.

ఈ సందర్భంగా ఉరవకొండ బీసీ సెల్ తాలూకా అధ్యక్షులు డి సురేష్ మాట్లాడుతూ అనంత జిల్లా పేద బడుగు బలహీన వర్గాల పాలిట ఆర్డిటి చేస్తున్న సేవలను యధాతతంగా కొనసాగించాలి. కేంద్ర ప్రభుత్వ ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయటంలో మీనమేషాలు లెక్కించటం సరికాదు. ఆర్ డి టి సేవలు ఆగిపోతే ఆర్థికంగా వెనుకబడిన అన్ని వర్గాల ప్రజలు సేవలకు దూరం కావాల్సి వస్తోంది. కేంద్ర ప్రభుత్వ వైఖరిని తూర్పారబట్టారు. జిల్లావ్యాప్తంగా పాదయాత్ర కొనసాగుతోంది. 13వ రోజు పాదయాత్ర కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ పరిధిలోని వర్లి గ్రామానికి చేరుకుంది. పాదయాత్రకు పెద్ద ఎత్తున ప్రతిస్పందన వచ్చింది. ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రజలు బాధిత లబ్ధిదారులు ఎండగట్టారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి అమ్మ పెట్టకూడదు అడుక్కోకూడదు అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. పాదయాత్ర తో మొదలు సంస్థ కోసం నిరాహార అమర దీక్షలు సైత%శీ% చేయటానికి తాము వెనకాడబోమని గ్రామ ప్రజలు తెలిపారు.

బీసీ సెల్ ఉరవకొండ తాలూకా అధ్యక్షులు డిష్ సురేష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బోయ సుశీలమ్మ, వైసిపి మహిళా నాయకురాలు వసంతమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బషీర్ తదితరులు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు

# బీజేపీ వికసిత్ భారత్ సంకల్ప సభ



ఉరవకొండ, జూన్ 16 (అనంత ప్రభ)

వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమం ఈ రోజు బీజేపీ మండల అధ్యక్షుల ఆచారి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు శ్రీ కొనకొండ్ల రాజేష్, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు , రాయదుర్గం మాజీ శాసనసభ్యులు కాపురామచంద్ర రెడ్డి , ముఖ్య అతిథితులుగా వేచ్చేసి ప్రసంగించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 11 సంవత్సరాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారత్ అమూల్యమైన మార్పులను అనుభవించిందని అన్నారు. శుచిత్వ భారతం, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా, ఉజ్వలా, జనధన్, ఆయుష్మాన్ భారత్ , జల్ జీవన్ మిషన్ పథకం. మెకిన్ ఇండియా,స్కిల్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ ,గరీబ్ అన్నా కళ్యాణ్ యోజన, ముద్రా యోజన,విశ్వ కర్మ యోజన లాంటి అనేక కీలక పథకాల ద్వారా దేశంలో పేద ప్రజలకు కోట్లాది మందికి మోదీ ప్రభుత్వం మేలు చేసిందని అన్నారు. ప్రతి కార్యకర్త దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్య కర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం కేంద్రం చొరవతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయుకులు మాదినేని లక్ష్మీనారాయణ , బీజేవైఎం రాష్ట్ర నాయకులు రమేష్ , బాలు, మాలపాటి హరి, సిద్దప్ప, బాలరాజు, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యక్రమం మాలపాటి నాగమణి, అంజలి, నిరంజన్ గుప్తా, వెంకటేష్, వనప్ప, ఇతర నాయుకులు పాల్గొన్నారు

# ఉరవకొండ లో ప్రవేట్, కార్పొరేట్ పాఠశాలలదోపిడీ అరికట్టాలి -:ఏ. ఐ.ఎస్. ఏ..



ఉరవకొండ, జూన్ 16 (అనంత ప్రభ)

పట్టణంలోని అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏ.ఐ.ఎస్.ఏ) కార్యాలయంలో ఉరవకొండ నియోజకవర్గ కన్వీనర్ భీమేష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... ఉరవకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ప్రవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేల రూపాయలు వసూలు చేస్తూ తల్లి దండ్రులను మోసాగిస్తున్నారరంటూ భీమేష్ ధ్వజమెట్టారు.

విద్యార్థులను, తల్లిదండ్రులను టెక్నో, ఈ టెక్నో,ఒలంపియాడ్ అంటూఏ. వీ. ఆర్. పాఠశాల దగా చేస్తుందన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం గుర్తింపు పొందిన అని మాత్రమే పేర్కొనాలి తప్ప, ఇతరత్రా తోకలు ఉండరాదని ఆరోపించారు.కొన్ని ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం వారు విద్యార్థుల తల్లిదండ్రులకి మాయ మాటలు చెపుతూ వాళ్ళ నుంచి వేలకు వేల రూపాయలు దోపిడీ కి పాల్పడుతున్నారని విమర్శించారు. అంతే కాకుండా ట్యూషన్ ఫీజులంటు, బుక్కులు, యూనిఫాంలు ఆఖరికి పెన్సిల్ ముక్కలు కూడా వదలకుండా ఫ్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు అమ్ముకుంటున్నారు. దీనిపై అనేక సార్లు మండల విద్యాశాఖ కార్యాలయాల ఎదుట ఆందోళన చేసినా మండల విద్యాధికారులు కళ్ళున్న కాబోదిలా వ్యవహారిస్తున్నారంటూ ఆరోపించారు.

గత ఐదేళ్ళుగా ఎం ఈ ఓ ఫ్రైవేట్ పాఠశాలకు తొత్తుగా తాబేదారుగా వ్యవహారించారని తెలిపారు. కనీసం ఇప్పుడైనా కళ్ళు తెరిచి జరుగుతున్న దోపిడీలు అరికట్టాలని హెచ్చరించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు దోపిడీ నివారణ చర్యలు తక్షణమే చేపట్టాలి, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను ఉదృతం చేస్తామని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏ.ఐ.ఎస్.ఏ) భీమేష్ హెచ్చరించారు.

# యాడికి కాలువకు కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి పేరు పెట్టాలి
## ప్రజా వేదికలో కలెక్టర్ కు సిపిఐ నాయకుల వినతి



యాడికి, జూన్ 16 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపములో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. యాడికి మండల సిపిఐ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ వీకే ఆదినారాయణరెడ్డి పేరును యాడికి కాలువకు పెట్టాలని, యాడికి కాలువకు పూర్తిస్థాయిలో నీటిని అందించి రైతన్నలకు సాగునీరు అందించాలన్నారు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు సాయం చేయాలన్నారు. వెంటనే జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, నేతన్నలకు గత ప్రభుత్వం నేతన్న నేస్తం 24 వేల రూపాయలను కూటమి ప్రభుత్వం 36 వేల రూపాయలు చేనేతలకు ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. చందన, దైవాలమడుగు గ్రామాల మధ్య ఆరు టీఎంసీల నీటి నిల్వ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని, రైతులకు ఉపయోగపడే విధంగా రాయలచెరువు, పెండేకల్లు రిజర్వాయర్ పూర్తి స్థాయిలో నీటితో నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ఓబిరెడ్డి, శ్రీరాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఐ సీనియర్ నాయకులు గరిడి శివన్న, ఆంజనేయులు, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, రామాంజనేయ రెడ్డి, వెంకటరమణ, చైతన్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు,







# డస్ట్ అలర్జీ ఉందా.. ఇంటిని ఇలా క్లీన్ చేయండి..

అలర్జీ.. చాలా సమస్యలకి ఈ చిన్న సమస్య కారణం. దీని వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. ఇంట్లోని చిన్న దుమ్ము వల్ల ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. అలాంటప్పుడు ప్రతి మూలని చక్కగా క్లీన్ చేయడం అనేది చాలా ముఖ్యం. కానీ, మనం అలా చేయలేం. ఎలా క్లీన్ చేయాలో తెలియదు. అలాంటివారికి ఓ అవగాహన కోసమే ఈ టిప్స్.

**ఇంట్లోని క్రిములే కారణం..**

ఆస్తమా, ఇతర బ్రీథింగ్ ప్రాబ్లమ్స్ రావడానికి ఇంట్లోని దుమ్ము కారకాలు ముఖ్య కారణం. వీటిని తొలగిస్తే చాలా వరకూ సమస్యలు దూరమవుతాయి. అందుకే ఎప్పటికప్పుడు ఇంటిని క్లీన్ చేస్తుండాలి. ఎంత క్లీన్ చేసినా, చేసే టైమ్‌లో, చేశాక కూడా కొన్ని క్రిముల వల్ల చాలా సమస్యలు వస్తాయి. అలాంటి వారు కొన్ని టిప్స్ పాటించడం మంచిది.

**మాస్క్..**

ఇల్లు క్లీన్ చేసేటప్పుడు మాస్క్ వాడాలి. ముఖ్యంగా అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు డిస్పోజబుల్, ఉతికిన మాస్క్‌లను వాడండి. ఇవి కూడా స్కిన్ ఫ్రెండ్లీగా ఉండాలి. చర్మానికి ఇబ్బంది పెట్టకుండాలి. కాటన్ మాస్క్‌లు వాడండి.

**క్లీన్ చేశాక..**

చాలా మంది మైక్రోఫైబర్ క్లాత్స్, కాటన్ టవల్స్‌తో ఇంటిని క్లీన్ చేస్తుంటారు. వీటితో క్లీన్ చేశాక చక్కగా వాటిని నీటితో ఉతకడం మంచిది. మాప్స్ హెడ్స్ క్లీన్ చేయాలి. ఎప్పటికప్పుడు మాప్ హెడ్స్ క్లీన్ చేయడం మంచిది.

**డిస్పోజబుల్ మంచివి..**

సింథటిక్ డస్టింగ్ వైప్స్ వంటి వాటికి దుమ్ము త్వరగా ఆకర్షిస్తాయి. అందుకే వీటిని వాడాక మళ్ళీ వాడకపోవడమే మంచిది. ఇవి తక్కువ ధరకే లభించడమే కాకుండా క్రిములని కూడా



దూరం చేస్తాయి. కాబట్టి వీటిని వాడడం చాలా మంచిది.

**క్లీనర్స్..**

చాలా మంది క్లీనింగ్ కోసం డిటర్జెంట్స్, స్టెయిన్ రిమూవల్ ప్రోడక్ట్స్ తీసుకుంటారు. అయితే, వాటిని వాడే ముందు లేబుల్స్ చేయడం మంచిది. ఇవి కూడా సువాసన లేనివి ప్లేన్‌వి తీసుకోవడం మంచిది. వైట్ వెనిగర్, బేకింగ్ సోడాతో కూడా క్లీన్ చేయొచ్చు. వీటిలో చక్కగా నిమ్మరసం కలిపి క్లీన్ చేయండి.

**వారానికి ఓసారి దుప్పట్లు..**

చాలా మంది పడక బట్టల్ని అంతగా పట్టించుకోరు. కానీ, ఎక్కువగా అలర్జీ కారక క్రిములు వీటిపైనే ఉంటాయి. కాబట్టి, వీటిని కచ్చితంగా వారానికి ఓసారైనా క్లీన్ చేయాలి. క్లీన్ చేశాక కచ్చితంగా ఎండలో ఆరబెట్టాలి.

# కళ్లు బాగా కనిపించాలంటే.. ఇవి కచ్చితంగా తినాలి..!



మన శరీరంలోని జ్ఞానేంద్రియాల్లో అతి ముఖ్యమైనవి కళ్లు. కళ్లు సరిగ్గా పనిచేయకపోతే.. ఏ పని సరిగ్గా చేయలేం. చదవడానికి, రాయడానికి, సాధారణ పనులు చేయడానికీ కష్టంగా మారుతుంది. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, కాలుష్యం, ఆహారపు అలవాట్లు, లైఫ్‌స్టైల్, మొబైల్ ఫోన్ల వాడకం కారణంగా.. దృష్టి సమస్యలతో భాదపడేవారి సంఖ్య రోజు-రోజుకూ ఎక్కువవుతోంది. దృష్టి సమస్యలతో బాధపడేవారు, కంటి చూపును రక్షించుకోవాలనుకునేవారు.. వారి డైట్ ఏ పోషకాలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం

**లుటిన్, జియాక్సంతిన్..**

లుటిన్, జియాక్సంతిన్ మన కంటిలో ఉండే.. కెరోటినాయిడ్లు. ఇవి సూర్యరశ్మి నుంచి కంటిని రక్షిస్తాయి. ఇవి లైట్ ఫిల్టర్‌గా పనిచేస్తాయి, యూవీ కిరణాల వల్ల కంటి కణజాలాలు దెబ్బతినకుండా కాపాడతాయి. అరోగ్యకరమైన కంటి కణాలకు హాని చేసే ఫ్రీ రాడికల్స్, అన్‌స్టేబుల్ మాలిక్యూల్స్ నుంచి జియాక్సంతిన్ రక్షిస్తుంది. లుటిన్ జియాక్సంతిన్ పొందడానికి.. మీ డైట్‌లో ముదరు ఆకుపచ్చ కూరలు, గుడ్లు, పసుపు, ఆరెంజ్ రంగు పండ్లు, బ్రోకలీ, మొక్కజొన్న, బఠానీ, కాలే వంటి ఆహార పదార్థాలు తీసుకోండి.
విటమిన్ సి ని ఆస్కార్బిక్ యాసిడ్ అని కూడా అంటారు. విటమిన్ సి ఆక్సిజన్ తీసుకోవడం, కంటి లోపల ఆక్సిజన్ తక్కువ స్థాయిని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. లెన్స్, విట్రస్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి, కంటి శుక్లాలం ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్ సి సహాయపడుతుంది. విటిమిన్ సి అధికంగా ఉండే... కివి, క్యాప్సికమ్, టమాటా, బ్రోకలీ, పాలకూర, జామ కాయ, సిట్రస్ పండ్లు, ద్రాక్ష పండ్లు మీ ఆహారంలో చేర్చుకోండి.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# సినిమా

## చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు సర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాంతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com